## నాలుగైదు రోజుల పాటు ధాన్యం 'కోతల' జోలికెళ్లొద్దు

### కలెక్టర్ కొయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** వాతావరణ శాఖ సూచనల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు వరి కోతలు చేయవద్దని జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష శుక్రవారం తెలిపారు.జిల్లాలో ఇది వరకే వరి కోసిన రైతులు వడ్ల మీద టార్పాలిన్ కవర్లు కప్పుకొని సం రక్షించుకోవాలని, వడ్లు తడిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అన్నారు. అధిక వర్షాల తర్వాత వరి పంటను కాపాడుకునేందుకు పొలం వద్ద గండ్లు పెట్టి నీరు తీసి వేయాలని, పడిపోయిన వారి మొదల్లలను లేపి పడుకోకుండా కట్టలు కట్టుకోవాలని, వరి గింజలు బాగా ఆరిన తర్వాత కోయాలని, హడావిడిగా కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్ళవద్దని, తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేయరని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 5 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, పంట నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంట కోతలను రైతులు 3 రోజులు వాయిదా వేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 01 నవంబరు, 2025 | పేజీలు :08


# మెనూ చార్జీలు పెంచితేనే నాణ్యమైన భోజనం సాధ్యం

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ఛార్జీలు పెంచకండా నాణ్యమైన భోజనాలు అందించడం సాధ్యం కాదని ఏఐటీయుసి నాయకులు అన్నారు. ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జగిత్యాల జిల్లాలోని మధ్యాహ్న భోజన వంట కార్మికులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముట్టడించి ధర్నా నిర్వహించి, విద్యాశాఖధికారి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఇంచార్జ్ వెన్న మహేష్ మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులుగా పనిచేస్తు విద్యార్థులకు నాణ్మమైన భోజనాలుఅందిస్తు, ఆ వంట బిల్లులు వేతనాలు 9 నెలలు ఫెండింగ్‌లో ఉంటే కార్మికులు ఎలా పనిచేస్తారని అన్నారు. గత ప్రభుత్వంచివరలో ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పది నెలలుగా చెల్లించకపోతే కార్మికులు ఎలా తట్టుకుంటారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే రూ.10,000 ఇస్తామని ప్రకటించి నేటికి అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం మెనూ ఛార్జీలు ప్రతి విద్యార్థికి 25 రూపాయలైన చెల్లించాలని లేదంటే సరుకులు మొత్తం ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేదంటే ఈనెల 12వ తేదిన ఛలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శి ఎండీ ముక్రం, మాడిశెట్టి కిరణ్, హనుమంత్, గుగ్గిళ్ల శారద, సరస్వతి, ఎండీ షంషేర్, అంకుష్, రాధా , పద్మతదితరులు పాల్గొన్నారు




# సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు
## నేటి తరానికి మార్గదర్శకం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతినీ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. అదనపు ఎస్పీ చంద్రయ్య,బెటాలియన్ కమాండెంట్ సురేష్,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,అసిస్టెంట్ కమాండెంట్ లు రాందాస్ , ఎస్. సురేష్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ, నాగేశ్వర రావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు,కిరణ్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది, విద్యార్థులు, యువత క్రీడాకారులు పాల్గొన్నారు.



# సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగాలి




**ప్రజాపక్షం/బైంసా :** గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసా జాతీయ సేవా పథకాము వాటోలి గ్రామంలో స్పెషల్ క్యాంప్ ముగింపు సమావేశం భాగంగా గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కాలేజ్ టు విలేజ్ అని ఎన్ఎస్ఎస్ లో భాగంగా గ్రామాల్లోకి వచ్చి వివిధ కార్యక్రమాలు చేయడం స్వచ్ఛభారత్ మొక్కలు నాటడం సామాజిక సర్వే చేస్తూ గ్రామస్తులను ప్లాస్టిక్ నివారణతో పాటు సామాజిక అంశాలపైన అవగాహన కల్పించడం అభినందనీయమని అంటూ అలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు గ్రామస్తులతో మమేకమైన తీరు వారుర ఎదుర్కొన్న పరిస్థితులు విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకుంటూ విద్యార్థులు కొత్తగా నేర్చుకున్న అంశాలు మర్చిపోకూడదని తాను కూడా ఒకప్పుడు ఎన్‌సిసి విద్యార్థినని ఇందులో చేరిన ప్రతి విద్యార్థి చక్కని విద్యతోపాటు క్రమశిక్షణను కలిగి ఉంటారని ఆ విధంగా ప్రతి విద్యార్థి సామాజిక సాంఘిక అవగాహనతో పాటు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో మరో అతిథి బైంసా పట్టణ సిఐ ఎన్.గోపీనాథ్ కూడా విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు.కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల స్పెషల్ క్యాంపులో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ఈ కార్యక్రమాల పట్ల మేము చేసిన సర్వే గాని విద్యార్థులు చేసిన సర్వే ద్వారా గ్రామస్తులు ఎంతో సంతోషంగా కరంగా విద్యార్థులను అభినందించారని ఈ క్యాంపుకు గ్రామ మాజీ సర్పంచ్ సచిన అలాగే వైద్యనాథ్ నాగేష్ లాంటి వారి తోడ్పాటును మర్చిపోలేమని అన్నారు.విద్యార్థులు ఈ ఏడు రోజుల క్యాంపులో సేవా దృక్పథంతో పనిచేయడమే కాదు గ్రామ స్వరాజ్యం అంటే ఏమిటి,గ్రామంలో ఉన్న వివిధ అంశాల పైన అవగాహనను పెంచుకున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆరె.రాజు డా.ఓం ప్రకాష్ లో మాట్లాడుతూ ఈ క్యాంపులో గ్రామస్తుల తోడ్పాటు గాని విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమని ఈ ఏడు రోజుల క్యాంపులో వారు చేసిన వివిధ సేవా కార్యక్రమాలు మొక్కలు నాటడం ఉచిత మోగా మెడికల్ క్యాంపు గ్రామస్తులకు ఎంతో సహాయపడ్డాయని కోరుకుంటూ వీటికి సహాయపడిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిపిడీసి ప్రెసిడెంట్ డాక్టర్ నాగేష్ కార్యదర్శి మనోజ్ సభ్యులు బాజీరావు మోసిన్లు విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రైజ్ మనీ తో పాటు వారిని అభినందిస్తూ ఇటువంటి సేవా దృక్పథం వీడనాడకూడదని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాన్ని సంపాదించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాని అప్పుడే జన్మ సార్థకత అవుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల రఘునాథ్ డా.పవన్ కుమార్ డా,భీమ్రావు పి.జి.రెడ్డి యు.రవికుమార్,డా.శంకర్ గుంత సుధాకర్ డా.కల్పన డా.సహెదాగలు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించి, తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ప్రత్యర్థులపై సిట్‌లను ఏర్పాటు చేసే ప్రభుత్వం ఇంత తీవ్రమైన శ్రీ వర్షిత మృతి విషయంలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణ చేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడం పట్ల ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 110 పిల్లలు వివిధ కారణాలతో మరణించారు. ఆ పిల్లల తల్లిదండ్రుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వర్షిత టాలెంటెడ్, ధైర్యం ఉన్న విద్యార్థిని అని అలాంటి అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడంపై సమాజానికి ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆత్మహత్యకు గంట ముందు తల్లిదండ్రులతో మాట్లాడిన శ్రీ వర్షిత మృతిపై ఉన్న అనుమానాలను ప్రభుత్వం తక్షణమే తొలగించాలని కోరారు. వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ చేసి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కవిత అన్నారు. శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఊరుకునేది లేదని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

# అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు ప్రతాపరెడ్డి (38) సంవత్సరాల వ్యక్తి అప్పుల బాధతో తాగుడుకు బానిసై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కోసన రాజు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రతాపరెడ్డి గత కొంతకాలంగా గల్ఫ్ దేశానికి వెళ్లి వస్తున్నాడని,చేసిన ఐదు లక్షల అప్పులు తీరకపోవడంతో త్రాగుడుకు బానిసై మనస్థాపానికి గురై ఇంటి బయట ఉన్న దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య ఏనుగు వర్ష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలను వెల్లడించారు.

# ధాన్యం తడవకుండా రక్షించు కోవాలి

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని వ్యవసాయ మార్కెట్, వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిసినల్ కలెక్టర్ బి ఎస్ లత శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లోని వరి తడవ కుండ తార్పాలిన్ కవర్లను కప్పుకొని రక్షించుకోవాల్సిందిగా పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో మల్యాల తహసిల్దార్ కే వసంత ఆర్ ఐ తిరుపతి , కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని గ్రామాలు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు33 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ వైర్లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కో ఏడిఈ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మత్తుల వల్ల మండలంలోని తాటి పెల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల తాటి పెల్లి, లంబాడీ పెల్లి గ్రామ వ్యవసాయ బావులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు. ఈ విద్యుత్తు అంత రాయనికి వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సాయమందించాలి

బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** అకాల వర్షాల భీభత్సంతో ఇల్లందకుంట మండలవ్యాప్తంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి,పత్తి పంటలు నీట మునిగి రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారని తెలిపారు. పత్తి పంట ఏరే దశలో ఉండగా కురిసిన వర్షాల కారణంగా ఒక్కో ఎకరానికి వేల రూపాయల నష్టం వాటిల్లిందని, రైతులకు తాము పెట్టిన పెట్టుబడి సైతం రాకుండా పోయిందన్నారు. వరి, పత్తి పంటలను పరిశీలించి రైతులకు తక్షణమే సరైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు నిరాశలో మునిగిపోకుండా వారికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తడిసిన వరిధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

ప్రజాపక్షం/చిగురుమామిడి: భారీ వర్షానికి మునిగిన వరి పంట వద్ద రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే కనీసం ధైర్యం చెప్పే వారు లేక విలవిలలాడుతున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య వాపోయారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో శుక్రవారం భారీ వర్షాలతో నష్టపోయిన పత్తి, వరి రైతులను పరామర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం, అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని 17 గ్రామాల్లో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని, పంటలు నష్టపోయిన రైతులను పట్టించుకునే వారు లేక రైతులు మానసికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయశాఖ అధికారులచే ప్రతి గ్రామంలో సర్వే చేయించి నష్టపోయిన రైతుల పేర్లను



రికార్డు చేసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం వరి పంటకు 50వేలు, పత్తిపంటకు 40 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాంబారి కొమురయ్య, పెసరి రాజేశం, రామోజు కృష్ణమాచారి, మారెళ్ల కొమురయ్య, బరిగెల సదానందం, శ్యామకూర సంపత్‌రెడ్డి, గుండ నరసయ్య, భూస అయిలయ్య, పందిపెల్లి బాబు, మ్రి కుమార్, ముంజ ఐలయ్య తదితరులున్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం ఆద్వర్యంలో పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలు రైతులకు కన్నీరు మిగిల్చిందన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగానికి భరోసాగా ఉండాల్సిన ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ



ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, రైతులు చింతల కౌశిక్, శ్రీనివాస్‌తో తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ వరప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అనేది చాలా కీలకమైనదని ఈ దశలో విద్యార్థులు ఒక పద్ధతి ప్రకారం చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వేదిక మీద ఉన్న అధ్యాపకులంతా ఒకప్పుడు మీలాగే విద్యార్థులుగా ఉండి ఉన్నత లక్ష్యాలతో చదివి ఈ స్థాయికి వచ్చిన వారని విద్యార్థులకు తహసిల్దార్ గుర్తు చేశారు. అంతకుముందు విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి భారతదేశాన్ని ముందుగా ప్రపంచ పటంలో నిలబెట్టిన ఘనత ఇందిరాగాంధీకి దక్కిందని కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడ్డం లక్పతి రెడ్డి, మల్లయ్య, రవీందర్, మహిపాల్, రమేష్ నర్సారెడ్డి, నారాయణరెడ్డి మల్లేష్ లక్ష్మ ణ్ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సంధర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో ఘన నివాళులుర్పించారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్వాతంత్ర పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని కొనియాడారు. అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారన్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, దేవస్థానం డైరెక్టర్లు గుడిశాల పరమేశ్వర్, గోలి కిరణ మూడెత్తుల మల్లేష్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, బొమ్మ శ్రీనివాస్, రింగుల రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు మేష రాజయ్య, మేడద తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యాయామంతో పాటు నడకని అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ప్రతి వ్యక్తి తమ జీవిత విధానంలో భాగంగా వ్యాయామంతో పాటు నడకను అలవర్చుకోవడంతో ఆరోగ్యవంతంగా ఉంటారని మల్లాపూర్ ఎస్సై కోసన రాజు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా మండల కేంద్రంలో 2కే రన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు , కలీం ,కానిస్టేబుల్ కిరణ్ సాధు నాయక్, గ్రామస్తులు యువత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి భూములపై అక్రమ వారసుడి బెదిరింపులు

**ఆర్డీవోకు గర్శకుర్తి గ్రామంలోని 100 కుటుంబాల మొర**

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** గత వంద సంవత్సరాల నుంచి తాత ముత్తాల కాలంలో పట్టాదారుల నుంచి భూములు కొనుగోలు చేసుకుని ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్న తమ ఇంటి భూములపై కన్నేసి అక్రమ వారసుడిగా పేర్కొంటూ ఖాళీ చేయాల్సిందేనంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని జిల్లాలోని గంగాధర మండలం గర్శకుర్తి గ్రామస్తులు వాపోయారు. దాదాపు 100 కుటుంబాలు కలెక్టరేట్‌లోని ఆర్డీవో కార్యాలయంలో మొరపెట్టుకుని వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామంలోని విజయనగర కాలనీలో దాదాపు 100 కుటుంబాలు సర్వే నెంబర్ 566లో గత వందేళ్ల క్రితం నుంచి పట్టాదారుల నుంచి భూములు కొనుగోలు చేసుకుని ఇండ్లు కట్టుకుని జీవిస్తున్నామని తెలిపారు. కూలీ నాలీ చేసుకుని బ్రతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల క్రితం కల్వకోట హనుమంతరావు తండ్రి వెంకటేశ్వర్‌రావు అనే వ్యక్తి మా ఇంటి భూములకు వారసుడిగా పేర్కొంటూ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని బెదిరిస్తూ తమకు నోటీసులు పంపించారని తెలిపారు. తామందరం వెంటనే ఆ సమయంలో స్పందించి జిల్లా కలెక్టర్‌కు విషయం తెలియజేస్తూ విన్నవించుకోగా వారు విచారణకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. అక్రమ వారసుడిగా పేర్కొంటున్న హనుమంతరావు సంబంధిత దస్తావేజులు పరిశీలించిన కలెక్టర్ ఆద్వర్యంలో ఆర్డీవో విచారణలో అక్రమ వారసత్వ దస్తావేజులుగా నిర్ధారించారని గుర్తు చేశారు. అప్పటి ఆర్డీవో కరీంనగర్ తమ కాలనీవాసులకు న్యాయం చేసి ప్రొసీడింగులు అందజేయడం జరిగిందన్నారు. తిరిగి పదేళ్ల తర్వాత కల్వకోట శేషగిరిరావు తండ్రి కల్వకోట హనుమంతరావు అనే పెద్దపల్లి వాస్తవ్యుడు తమ ఇంటిస్థలాలు, ఖాళీ స్థలాలు తమవేనంటూ అక్రమ నోటీసులు పంపించి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. దాదాపు 12 ఎకరాలకు పైగా ఉన్న ఇండ్లు, ఇంటి స్థలాలను అక్రమంగా కాజేయాలని అక్రమ వారసుల పేరిట వేధిస్తున్నవారినుంచి రక్షిస్తూ నోటీసులను రద్దు చేసి న్యా యం చేయాలని కోరారు. కాలనీవాసుల్లో అనిల్‌కుమార్‌తో గురిచేస్తున్నారని తెలిపారు. పాటు దాదాపు 100 కుటుంబాల సభ్యులు పాల్గొని ఆవేదన వ్యక్తం చేశారు.

## అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు ప్రతాపరెడ్డి (38) సంవత్సరాల వ్యక్తి అప్పుల బాధతో తాగుడుకు బానిసై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కోసన రాజు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రతాపరెడ్డి గత కొంతకాలంగా గల్ఫ్ దేశానికి వెళ్లి వస్తున్నాడని,చేసిన ఐదు లక్షల అప్పులు తీరకపోవడంతో త్రాగుడుకు బానిసై మనస్థాపానికి గురై ఇంటి బయట ఉన్న దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య ఏనుగు వర్ష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలను వెల్లడించారు.

## ధాన్యం తడవకుండా రక్షించు కోవాలి

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని వ్యవసాయ మార్కెట్, వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిసినల్ కలెక్టర్ బి ఎస్ లత శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లోని వరి తడవ కుండ తార్పాలిన్ కవర్లను కప్పుకొని రక్షించుకోవాల్సిందిగా పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో మల్యాల తహసిల్దార్ కే వసంత ఆర్ ఐ తిరుపతి , కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని గ్రామాలు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు33 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ వైర్లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కొ ఏడిఈ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మత్తుల వల్ల మండలంలోని తాటి పెల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల తాటి పెల్లి, లంబాడీ పెల్లి గ్రామ వ్యవసాయ బావులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు. ఈ విద్యుత్తు అంత రాయనికి వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సాయమందించాలి

**బిజెపి మండల అధ్యక్షుడు**

**బైరెడ్డి రమణారెడ్డి**

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** అకాల వర్షాల భీభత్సంతో ఇల్లందకుంట మండలవ్యాప్తంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి,పత్తి పంటలు నీట మునిగి రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారని తెలిపారు. పత్తి పంట ఏరే దశలో ఉండగా కురిసిన వర్షాల కారణంగా ఒక్కో ఎకరానికి వేల రూపాయల నష్టం వాటిల్లిందని, రైతులకు తాము పెట్టిన పెట్టుబడి సైతం రాకుండా పోయిందన్నారు. వరి, పత్తి పంటలను పరిశీలించి రైతులకు తక్షణమే సరైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు నిరాశలో మునిగిపోకుండా వారికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించి, తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ప్రత్యర్థులపై సిట్‌లను ఏర్పాటు చేసే ప్రభుత్వం ఇంత తీవ్రమైన శ్రీ వర్షిత మృతి విషయంలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణ చేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడం పట్ల ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 110 పిల్లలు వివిధ కారణాలతో మరణించారు. ఆ పిల్లల తల్లిదండ్రుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వర్షిత టాలెంటెడ్, ధైర్యం ఉన్న విద్యార్థిని అని అలాంటి అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడంపై సమాజానికి ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆత్మహత్యకు గంట ముందు తల్లిదండ్రులతో మాట్లాడిన శ్రీ వర్షిత మృతిపై ఉన్న అనుమానాలను ప్రభుత్వం తక్షణమే తొలగించాలని కోరారు. వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ చేసి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కవిత అన్నారు. శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఊరుకునేది లేదని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

# తడిసిన వరిధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/చిగురుమామిడి: భారీ వర్షానికి మునిగిన వరి పంట వద్ద రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే కనీసం ధైర్యం చెప్పే వారు లేక విలవిలలాడుతున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య వాపోయారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో శుక్రవారం భారీ వర్షాలతో నష్టపోయిన పత్తి, వరి రైతులను పరామర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం, అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని 17 గ్రామాల్లో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని, పంటలు నష్టపోయిన రైతులను పట్టించుకునే వారు లేక రైతులు మానసికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయశాఖ అధికారులచే ప్రతి గ్రామంలో సర్వే చేయించి నష్టపోయిన రైతుల పేర్లను రికార్డు చేసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం వరి పంటకు 50వేలు, పత్తిపంటకు 40 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాంబారి కొమురయ్య, పెసరి రాజేశం, రామోజు కృష్ణమాచారి, మారెళ్ల కొమురయ్య, బరిగెల సదానందం, శ్యామకూర సంపత్‌రెడ్డి, గుండ నరసయ్య, భూస అయిలయ్య, పందిపెల్లి బాబు, మర్రి కుమార్, ముంజ ఐలయ్య తదితరులున్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలు రైతులకు కన్నీరు మిగిల్చిందన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగానికి భరోసాగా ఉండాల్సిన ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, రైతులు చింతల కౌశిక్, శ్రీనివాస్‌తో తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ వరప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అనేది చాలా కీలకమైనదని ఈ దశలో విద్యార్థులు ఒక పద్ధతి ప్రకారం చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వేదిక మీద ఉన్న అధ్యాపకులంతా ఒకప్పుడు మీలాగే విద్యార్థులుగా ఉండి ఉన్నత లక్ష్యాలతో చదివి ఈ స్థాయికి వచ్చిన వారని విద్యార్థులకు తహసిల్దార్ గుర్తు చేశారు. అంతకుముందు విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి భారతదేశాన్ని ముందుగా ప్రపంచ పటంలో నిలబెట్టిన ఘనత ఇందిరాగాంధీకి దక్కిందని కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడ్డం లక్పతి రెడ్డి, మల్లయ్య, రవీందర్, మహిపాల్, రమేష్ నర్సారెడ్డి, నారాయణరెడ్డి మల్లేష్ లక్ష్మ ణ్ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సంధర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో ఘన నివాళులుర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్వాతంత్ర పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని కొనియాడారు. అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారన్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, దేవస్థానం డైరెక్టర్లు గుడిశాల పరమేశ్వర్, గోలి కిరణ మూడెత్తుల మల్లేష్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, బొమ్మ శ్రీనివాస్, రింగుల రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు మేష రాజయ్య, మేడద తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యాయామంతో పాటు నడకని అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ప్రతి వ్యక్తి తమ జీవిత విధానంలో భాగంగా వ్యాయామంతో పాటు నడకను అలవర్చుకోవడంతో ఆరోగ్యవంతంగా ఉంటారని మల్లాపూర్ ఎస్సై కోసన రాజు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా మండల కేంద్రంలో 2కే రన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు , కలీం ,కానిస్టేబుల్ కిరణ్ సాధు నాయక్, గ్రామస్తులు యువత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి భూములపై అక్రమ వారసుడి బెదిరింపులు

**ఆర్డీవోకు గర్శకుర్తి గ్రామంలోని 100 కుటుంబాల మొర**



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** గత వంద సంవత్సరాల నుంచి తాత ముత్తాల కాలంలో పట్టాదారుల నుంచి భూములు కొనుగోలు చేసుకుని ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్న తమ ఇంటి భూములపై కన్నేసి అక్రమ వారసుడిగా పేర్కొంటూ ఖాళీ చేయాల్సిందేనంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని జిల్లాలోని గంగాధర మండలం గర్శకుర్తి గ్రామస్తులు వాపోయారు. దాదాపు 100 కుటుంబాలు కలెక్టరేట్‌లోని ఆర్డీవో కార్యాలయంలోమొరపెట్టుకుని వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామంలోని విజయనగర కాలనీలో దాదాపు 100 కుటుంబాలు సర్వే నెంబర్ 566లో గత వందేళ్ల క్రితం నుంచి పట్టాదారుల నుంచి భూములు కొనుగోలు చేసుకుని ఇండ్లు కట్టుకుని జీవిస్తున్నామని తెలిపారు. కూలీ నాలీ చేసుకుని బ్రతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల క్రితం కల్వకోట హనుమంతరావు తండ్రి వెంకటేశ్వర్‌రావు అనే వ్యక్తి మా ఇంటి భూములకు వారసుడిగా పేర్కొంటూ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని బెదిరిస్తూ తమకు నోటీసులు పంపించారని తెలిపారు. తామందరం వెంటనే ఆ సమయంలో స్పందించి జిల్లా కలెక్టర్‌కు విషయం తెలియజేస్తూ విన్నవించుకోగా వారు విచారణకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. అక్రమ వారసుడిగా పేర్కొంటున్న హనుమంతరావు సంబంధిత దస్తావేజులు పరిశీలించిన కలెక్టర్ ఆద్వర్యంలో ఆర్డీవో విచారణలో అక్రమ వారసత్వ దస్తావేజులుగా నిర్ధారించారని గుర్తు చేశారు. అప్పటి ఆర్డీవో కరీంనగర్ తమ కాలనీవాసులకు న్యాయం చేసి ప్రొసీడింగులు అందజేయడం జరిగిందన్నారు. తిరిగి పదేళ్ల తర్వాత కల్వకోట శేషగిరిరావు తండ్రి కల్వకోట హనుమంతరావు అనే పెద్దపల్లి వాస్తవ్యుడు తమ ఇంటిస్థలాలు, ఖాళీ స్థలాలు తమవేనంటూ అక్రమ నోటీసులు పంపించి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. దాదాపు 12 ఎకరాలకు పైగా ఉన్న ఇండ్లు, ఇంటి స్థలాలను అక్రమంగా కాజేయాలని అక్రమ వారసుల పేరిట వేధిస్తున్నవారినుంచి రక్షిస్తూ నోటీసులనురద్దుచేసిన్యాయం చేయాలని కోరారు. దాదాపు 100 కుటుంబాల సభ్యులు పాల్గొని ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్మికుల హక్కుల సాధనలో ఏఐటియుసిది కీలకపాత్ర






**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన పతాకాన్ని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ కార్మికులకు ఏఐటియుసి అండగా నిలుస్తూ కార్మిక వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతుందన్నారు. అనేక కార్మిక చట్టాలతో పాటు 44 కార్మిక చట్టాలను ఏఐటియుసి అగ్రబాగాన నిలబడి పోరాటాల ద్వారా సాధించుకోగలిగామన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక బడా పారిశ్రామిక వేత్తలకు లాభాలు చేకూర్చేందుకు 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తేవడం జరిగిందని, వీటిని రద్దు చేసి పాత చట్టాలను పునరుద్దరించాలని, దేశంలో నూతన పరిశ్రమలు వెంటనే నెలకొల్పాలన్నారు. బిజెపి ఎన్డీయే కూటమిని బొంద పెట్టేందుకు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని బుచ్చన్న యాదవ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు జంగా తిరుపతి, కార్యదర్శి కడారి బీరయ్య, పిట్టల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు కెంసారం శ్రీనివాస్, గుర్తురి శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, నాయకులు నన్నవేని కొమురయ్య, రేగుల కుమార్, పైడిపల్లి రాజు, అల్లెపు బాలయ్య, జక్కుల ఆగయ్య, నడిగడ్డ సంపత్, బి. యుగేందర్, రాజేందర్, బుచ్చయ్య, భాగ్య, ఆంజనేయులు, సాంబయ్య, తదితరులున్నారు.

### కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసిది ఎనలేని కృషి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ః** దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసి ది ఎనలేని కృషి ఉందని , కార్మికుల ఎజెండానే ఏఐటియుసి జండా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు,ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ బొంబా యి నగరంలో 1920 అక్టోబర్ 31 న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికవర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటియుసి చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటియుసి ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 కార్మిక కోడ్‌ను అమల్లోకి తీసుకు వస్తున్నారని వాటిని ఎదుర్కోవాలంటే పోరాటం వల్లనే సాధ్యమవుతుందని వారు అన్నారు. నేడు సింగరేణి లో కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి చేసిన పోరాటాలేనని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడుకోవాలని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం మరిన్ని పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు నాయిని శంకర్, లెనిన్, నవీన్, పొన్నం రంజిత్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొంథా తుపాన్ ప్రభావంతో రైతులకు భారీ నష్టం



**ప్రజాపక్షం/ముత్తారం :** మొంథా తుపాన్ ప్రభావంతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయి నా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఒక్క గ్రామాన్నీ సందర్శించకపోవడం విచారకరమని ముత్తారం పాక్స్ మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల పంట నష్టంపై అంచనా వేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.

## పదవీవిరమణ జీవితంలో సహజం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ ః** పెద్దపల్లి పట్టణం లోని కమాన్ రోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా భాద్యతలు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన ఆకుల మనోహర్ రావును గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంఈ వో సురేందర్ కుమార్, ఇంచార్జి హెచ్ ఎం పద్మజా రాణి,సి ఆర్ పి బాలసాని వెంకటేశం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

### ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని విద్యార్థుల సౌకర్యం కోసం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవిలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు పరీక్ష కేంద్రం అందుబాటులో లేక, ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి వెళ్లి పరీక్షలు రాస్తున్నారని అన్నారు. మండలానికి చివరిగా ఉన్న గ్రామలు, తండాలలోని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయని, సమయానికి బస్సులు లేకపోవడం, ప్రైవేటు వాహనాల్లో వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్ పరీక్షల షెడ్యులు ఈ రోజు విడుదల అయిందని, వెంటనే విద్యాధికారి స్పందించి పరీక్ష కేంద్రం ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో విద్యార్థులతో కలసి దశల వారిగా ఉద్యమం చేపడతామని అన్నారు.

## ఆడపిల్లలను వేధిస్తే చర్యలు

**ప్రజాపక్షం/గంగాధరః** ఆడపిల్లలను వేధిస్తే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరించారు. మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులను వేధించిన ఘటనలో శుక్రవారం పాఠశాలను సందర్శించి విధ్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో ఉన్న సమస్యల గురించి తనకు సమాచారం ఇవ్వాలని, పెద్దన్నలా అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. పాఠశాలలో విధ్యార్థులను వేధించిన ఘటనలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్,హైదరాబాద్, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిమిషాల్లోనే నిందితుడైన అటెండర్‌ను, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన హెచ్ ఎంను సస్పెండ్ చేయించినట్లు తెలిపారు. సింగిల్‌విండో చైర్మన్‌వెలిచాల తిరుమల్‌రావు, మార్కెట్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, ఎంఆర్‌వో అంబటి రజిత, ఎంపిడివో దమ్మని రాము, ఎంఈవో ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, పడాల రాజన్న, సాగి అజయ్‌రావు, బూరుగు గంగన్న ఉన్నారు.

## నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ః** ఇటుక బట్టి యజమాని, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో పెద్దపెల్లి జిల్లా పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామ శివారులో శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో విద్యుత్ షాక్ తో దాగేటి మల్లేష్ (28) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గౌరెడ్డిపేట గ్రామ శివారులో గల ఎమ్మెస్సార్ ఇటుక బట్టి వద్ద మేకలు మేపడానికి వెళ్లిన యువకుడు విద్యుత్ శాఖ, ఇటుక బట్టి యజమాని నిర్లక్ష్యంతో క్రింద వేలాడుతున్న విద్యుత్ వైరుకు గొర్రె తాకి కిందపడగా దానిని కాపాడబోయి దాగేటి మల్లేష్ అనే యువకుడు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గౌరెడ్డిపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు.

### నిందితులను కఠినంగా శిక్షించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

ఇటుక బట్టిలలో యజమాని మరియు విద్యశాఖ నిర్లక్ష్యంతో ఇటుక భట్టిలలో గత కొన్నేళ్ల నుంచి అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో అనేక నిండు ప్రాణాలు బలయ్యాయని ఇప్పటికైనా జరిగిన సంఘటన పై అధికారులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం పై కూడా అధికారులు విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు.

## బూత్‌స్థాయి ప్రతినిధులను తప్పనిసరిగా నియమించాలి




**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీః** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సమర్ధవంతంగా సాగడానికి ప్రతి పోలింగ్ స్టేషన్‌కు రాజకీయ పార్టీలు బూత్‌స్థాయి ప్రతినిధులను తప్పనిసరిగానియమించాల్సిన అవసరముందని డిఆర్‌వో బి.వెంకటేశ్వర్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్‌వో బి.వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్‌ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, ఎంఐఎం ప్రతినిధి బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిఎస్‌పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహారీగోడ నిర్మాణానికి రూ.15 లక్షలు, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.3 లక్షల నిధులు మంజూరు చేసి శుక్రవారం సంబంధిత పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల యాజమాన్యం, వాకర్స్ టీం సభ్యులు చొప్పదండి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమిరెడ్డి, ఎంఈవో మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, మహిళ అధ్యక్షురాలు గుంటి స్వరూప, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కొలపురి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, అధికారులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ఐక్యత చాటాలి



**ప్రజాపక్షం/కొడిమ్యాలః** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం సర్దార్ పటేల్ జన్మదిన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శం చేసుకొని నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ బి.భాస్కర్ , కళాశాల అధ్యాపకులు జైపాల్‌రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణరెడ్డి,జయశీల అనిల్, తిరుపతి, నర్సయ్య, సుమన్ శ్యాంకుమార్, దీక్షిత వాలంటీర్స్ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ః** జగిత్యాల జిల్లా పోలీసుకార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు కార్యక్రమం న్యూ బస్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్‌స్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు. డీఎస్పీ రఘుచందర్, ఎస్‌బి ఇన్స్‌ఫెక్టార్ ఆరిఫ్ అలీఖాన్, రిజర్వ్ ఇన్స్‌ఫెక్టార్లు సైదులు, వేణు, సిఐలు రవి, కరుణాకర్, ఎస్ఐలు , పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు , స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ధర్మపురి :** స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనల స్ఫూర్తితో దేశ ఐక్యతకు అభివృద్ధి కి కృషి చేయాలని జగిత్యాల జిల్లా ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పట్టణంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టూ కె పరుగు పందెం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి జెండా ఊపి రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్, పోలీస్ సిబ్బంది, యువతీయువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేయడంలో ఎంతో పాటు




పడ్డాడని, స్వతంత్ర తెలంగాణ ఏర్పడడంలో తన కృషి ఎంతో ఉందని తెలిపారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విధ్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్‌కుమార్, వెంగళ హరి ప్రసాద్, అధ్యాపక బృందం జగన్, రాజేశం, మౌనిక, రేఖ, వందన, సతీష్, లావణ్య, విధ్యార్థులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** శుక్రవారం రోజున గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో భాగంగా గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనిటీ గురించి మరియు డైవర్సిటీ గురించి మాట్లాడారు. ఉపాధ్యాయురాలు శారద, ఆమని మరియు శ్రీవిద్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భిన్నత్వంలో ఏకత్వంల ఉండాలని మరియు ఐక్యతతో ప్రతి పని సాధ్యమవుతుందనీ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ రవీందర్ , ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/రామగిరి :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగ్గా శుక్రవారం అర్జీ3 జిఎం॥ కార్యాలయం ఆవరణలో జాతీయ ఐక్యతా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. జీ.ఎం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్‌ని ఉక్కు మనిషి అని అందరూ అంటారు. ప్రాతినిధ్య సంఘం నాయకుడు కోట రవీందర్ రెడ్డి,ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ,ఎం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజారెడ్డి, మురళికృష్ణ, సుదర్శనం, సి.జె. సురేఖ, రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సదర్భంగా రాష్ట్రీయ ఏక్తా దీవాస్ 2025 రన్ ఫర్



యూనిటీ 2కె రన్ ఎల్లారెడ్డిపేట పోలీసుల ఆధ్వర్యంలో జరిపారు. శుక్రవారం ఉదయం 7గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి హెచ్‌పి పెట్రోల్ బంక్ వరకు వెళ్లి తిరిగి స్టేషన్ వరకు చేరుకున్నారు. కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేటకు చెందిన ఉత్సహవంతులైన యువకులు, స్టేషన్ సిబ్బందితో పాటు ఎస్ఐ రాహుల్ రెడ్డి, స్వచ్ఛంధ సంస్థ నాయకుడు వంగ గిరిధర్‌రెడ్డిలు, సత్యంరెడ్డి, కస్తూర్భ గాంధీ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




**చందుర్తి :** అక్టోబర్ 31 ఏక్తాదివాస్ ని పురస్కరించుకొని మందుర్తి మండల కేంద్రం లో శుక్రవారం స్థానిక ఎస్సై జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యం లో 2 కే రన్ నిర్వహించారు. మండల కేంద్రం లో అమరవీరుల స్థూపం , అంబేద్కర్ బస్టాండు మీదుగా 'రన్ ఫర్ యూనిటీ' పేరుతో 2 కే రన్ న్విహించామన్నారు.విద్యార్థులు,అథ్లెట్స్,యువకులు, అంబులెన్స్ సిబ్బంది, పోలీసు సిబ్బం ది పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి ఆద్వర్యంలో పోలీస్ట్ స్టేషన్ నుండి గోవ్నిందుపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ఫర్ యూనిటీ (ఐక్యత పరుగు )కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2కె రన్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు,మీడియా మిత్రులు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు కిలోమీటర్ల ఐక్యత పరుగులో మొదటి స్థానం అభి చిల్వాకోడూర్, రెండవ స్థానం పడాల సుదర్శన్ ,మూడవ స్థానం జెడల రాము విజేతలుగా నిలిచారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూముందుంటుందిఎస్ఐఆశాభావంవ్యక్తం చేశారు.

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సంధర్భంగా శుక్రవారం ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఇల్లందకుంట నుంచి సిరిసేడు వరకు 2 కిలోమీటర్ల రన్ నిర్వహించినట్లు జమ్మికుంట రూరల్ సిఐ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో జాతీయ ఐకమత్యం, శాంతి, ఐక్యత అనే సందేశాలను ప్రోత్సహించిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐతో పాటు ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ ఈవెంట్‌లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి ప్రైజ్ మనీ అందజేశారు.



**జమ్మికుంటః** జమ్మికుంట పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సంధర్భంగా పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఆద్వర్యంలో శుక్రవారం 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి సిబ్బంది, యువకులు 2కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎస్ఐలు సతీష్, నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**గోదావరిఖని :** సింగరేణి ఆర్‌జి1 ఏరియా కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి, ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధులు సర్ధార్ వల్లభ్‌భాయ్ పటేల్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వందలాది స్వదేశి సంస్థానాలను విలీనం చేసి ఐక్య భారతాన్ని నిర్మించిన మహానీయుడు పటేల్ అని జీఎం లలిత్‌కుమార్ అన్నారు. అఖండ భారతాన్ని నిలబెట్టేందుకు పటేల్ చేసిన కృషిని వివరించారు. పీవో హన్మంతరావు అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఎస్వోటూ జీఎం చంద్రశేఖర్, ఎజీఎం అంజనేయులు, ఎఐటీయుసి ప్రతినిధి రాజు, అధికారులు ధనలక్ష్మి భాయి, బీమా, లక్ష్మిరాజు, సాంబశివరావు, సీనియర్ పీవోలు శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, ఫిరోజ్‌ఖాన్, శ్రీధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.




**ప్రజా పక్షం/రుద్రంగి :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో భాగంగా 2కె రన్ నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత తొలి ఉపప్రధాని స్వతంత్ర సమరయోధులు దివంగత శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా స్థానిక ఇందిరా చౌక్ నుండి గంగమ్మ కామన్ వరకు 2కె రన్ నిర్వహించడం జరిగిందన్నారు. రుద్రంగి పోలీస్ శాఖ తరపున సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళులర్పించామన్నారు. హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సంతోష్, రామకృష్ణ,మధు, విక్రమ్, హోమ్ గార్డ్ రాము పాల్గొన్నారు.




**రాజన్న సిరిసిల్ల :** దేశ సమగ్రత, ఐక్యత విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. శుక్రవారం భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీ నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.బర్కం లక్ష్మి , వర్గం నవీన్, నాగరాజు, దుమాల శ్రీకాంత్, హరీష తిరుపతి రెడ్డి, శీలం రాజు, బుర్ర శేఖర్ గౌడ్, దేవేందర్ రెడ్డి, ఆత్మారం పాల్గొన్నారు.

**రాజన్నసిరిసిల్ల :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నీ పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యా



లయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు,ఆర్.ఐ లు రమేష్, మధుకర్ , యాదగిరి,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములవాడ:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలోభాగంగా2కెరన్‌నిర్వహించారు. ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తిమార్గదర్శకమని తెలిపారు.

# జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 317 వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని అన్నారు.నేటి వరకు జిల్లాలో 10 సోయా బీన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించడంతో పాటు,ఈరోజు వరకు మొత్తం 29 వేల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పంటను రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు.వివిధ ఏజెన్సీల ద్వారా అన్ని పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు,రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు.రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం వచ్చాక అమ్మాలని చెప్పారు.దీని ద్వారా ప్రభుత్వ అందించే పూర్తి మద్దతు ధర అందుతుందని తెలిపారు.రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని నష్టపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.



# 2కె రన్‌లో పాల్గొన్న ప్రజలు, యువకులు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** శుక్రవారం రాష్ట్రీయ ఏకతా దివస్ సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిజాంసాగర్ మండలకేంద్రంలో ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించారు. ఈ రన్ నవోదయా విద్యాలయం నుండి ప్రారంభమై నిజాంసాగర్ అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినట్లు సబ్ ఇన్సిపెక్టర్ పేర్కొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రామారావు పటేల్ రాక..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో(పిఎసిఎస్),ఐకెపి(డి.ఆర్.డి.ఎ)ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో శనివారం రోజున ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పలు గ్రామాలకు రానున్నారని మండల బిజెపి అధ్యక్షుడు బోడికే సాయన్న తెలిపారు.

# దేశ సమైక్య ఐక్యతే ఏక్తా దివాస్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఏక్తా దివాస్ నీ పురస్కరించుకొని స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు.పట్టణంలోని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని కొమరం భీం చౌరస్తా నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు పట్టతణంలోని ప్రధాన వీధుల గుండా 2కె రన్ నిర్వహించారు.ఇందులో పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక యువత,విద్యార్థులు,పట్టణవాసులు పాల్గొన్నారు.సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాచరిక దివానులుగా ఉన్న భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉక్కు మనిషి అని,అంతటి మహోన్నతమైన వ్యక్తి జయంతిని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ,అదే విధంగా పోలీసు అమర్ల జ్ఞాపకాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఖానాపూర్




సిఐ అజయ్ కుమార్ తెలిపారు.తదనంతరం వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక యువత,వివిధ పాఠశాలల విద్యార్థులు పోలీస్ సిబ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టును సందర్శించిన గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మెన్



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టును శుక్రవారం గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మెన్ పాండే సందర్శించారు. స్వచ్చతాహీ సేవా, స్పెషల్ క్యాంపెయిన్ 5.0, ఒక చెట్టు అమ్మ పేరుతో కార్యక్రమాలలో భాగంగా ఆయన ప్రాజెక్టును పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన ప్రాజెక్టు పరిసరాలలో పరిశుభ్రతా కార్యక్రమాలు, నీటి నిర్వహణ, ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహ పెంపు వంటి అంశాలను సమీక్షించారు. ప్రాజెక్టు అధికారులు నిర్వహిస్తున్న శుభ్రతా కార్యక్రమాలను అభినందించారు. అంతేకాకుండా అమ్మ కొరకు ఒక చెట్టు కార్యక్రమంలో మొక్క నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగొలు చేయాలని శుక్రవారం బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు.రైతులు కష్టపడి పండించిన పంట ఖానాపూర్ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# సమస్యలు ఉన్న చోటే నగర అభివృద్ధి నిధులు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ప్రజాపక్షం/బైంసా :** 15 కోట్ల రూపాయల నగర అభివృద్ధి నిధులను బైంసా పట్టణంలోని అన్ని వార్డు లో వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.శుక్రవారం బైంసా లోని ఆయన నివాసంలో మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని చేపట్టిన సందర్భంగా అయన మాట్లాడారు.14 పనులకు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడంతో పనుల మార్పుపై చర్చించారు.పూర్తి స్థాయి లో రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాలు,డ్రైనేజీలు లేని చోట ఈ పనులు చేపట్టాలని అధికారులకు దిశ,నిర్దేశం చేశారు.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా 3 కోట్ల 75 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టెందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు.శివారు



కాలనీలతో పాటు సమస్యలు అధికంగా ఉన్న చోట పరిష్కరించేందుకు దృష్టి సారించాలన్నారు.అభివృద్ధి అన్ని వార్డ్ల్లో జరిగే విధంగా చూడాలన్నారు.సమీక్షా లో మున్సిపల్ కమిషనల్ రాజేష్ కుమార్,మున్సిపల్ డి.ఇ.జాదవ్ సంతోష్,వర్క్ ఇన్స్పెక్టర్ లు అనిల్,అన్సార్,ఉన్నారు.

# మహనీయులకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/పిట్లం:** భారతదేశపు మొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి, స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాణ రూపకర్త, ఉక్కు మనిషిగా పేరొందిన భారతరత్న సర్దార్ వల్లాభాయ్‌పటేల్ జయంతిని పిట్లం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, యువజన సంఘాల వారు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పీఏసీఎస్ చైర్మెన్ శపథంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, అశోక్, శేఖర్, మోయిన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంరోజ్, మొహ్మద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సామాజిక రచయితల సంఘం

# జిల్లా కన్వీనర్‌గా వెంకగారి భూమయ్య నియామకం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాకి చెందిన జర్నలిస్ట్ వ్యాసకర్త రచయిత వెంకగారి భూమయ్య ను తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్గ నియమించిన్నట్లు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ప్రేమ్ లాల్ తెలిపారు.హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సామాజిక సమస్యల మీద రచనలు చేస్తూ పలు పత్రికలకు వ్యాసలు రాయడం లో వారు దిట్ట అన్నారు.సతీష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి మార్గ దర్శకులు రచయితలు అని ఒక్క సిరా చుక్క లక్ష మెధల్ల కలయిక అని అన్నారు.సామాజిక అంశాల మీద రచయిత లు రచనలు చేయాలని అన్నారు.తనను జిల్లా కన్వీనర్ గా నియామకం చేసిన సతీష్ రెడ్డి,ప్రేమ్ లాల్ కీ కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులకు టీ షర్టు అందజేత..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని



కంజర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గగాన్ కన్స్టక్షన్ యజమాని మంజూలాపూర్ కు చెందిన శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులకు టీ షర్టు,టై, బెల్టులు అందించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శ్రీనివాస్ తన సొంత డబ్బులతో విద్యార్థులకు యూనిఫామ్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సాధారణ కుటుంబ విద్యార్థిని,సాధించిన ఎంబిబిఎస్ సీటు..!

**ప్రజాపక్షం/బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని విద్యార్థినికి,ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి,బాసర మండలం బిదిరెల్లి గ్రామానికి చెందిన చంద్రకాంత్ పటేల్ కుమార్తె అంకిత విద్యార్థిని ని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆమెను ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నీట్‌లో ఉత్తీర్ణత సాధించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ముందుగా వారి తల్లిదండ్రులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినీ విద్యార్థులను ఆకాంక్షించారు.



# పిట్లంలో రన్ ఫర్ నేషన్ ఏక్తా యాత్ర

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్‌పటేల్ 150 వ జయంతి సందర్భంగా సర్దార్ వల్లాభాయ్‌పటేల్ విగ్రహం వరకు రన్ ఫర్ నేషన్ ఏక్తా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వల్లాభాయ్‌పటేల్ విగ్రహానికి స్థానిక తహసీల్దార్ నరేంధర్‌గౌడ్, మండల విద్యాశాఖ అధికారి దేవిసింగ్, ఎస్సై వెంకట్‌రావ్‌పాటిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# త్యాగమూర్తి ఇందిరా గాంధీకి ఘన నివాళి

## నిర్మల్ డిసి కార్యాలయంలో

### కాంగ్రెస్ నాయకుల స్మరణ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి,అజేయ నాయకురాలు ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో నివాళుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో ఒక అజరామరమైన నాయకురాలు,దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన ధైర్యవంతురాలు ఆమె అని కొనియాడారు.దేశ సార్వభౌమత్వం కాపాడటంలో ఆమె పోషించిన పాత్రను,అలాగే పేదల అభ్యున్నతి కొసం అమలు చేసిన గరీబీ హటావో వంటి పథకాల ద్వారా ఆమె భారతీయ ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారని శ్రీహరి రావు గుర్తుచేశారు.ఆమె ఆలోచనలు,ధైర్యవంతమైన నాయకత్వం ఈ తరం యువతకు స్ఫూర్తి కావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆమె దేశానికి చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. పీసీసీ కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,సేవా దళం,మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాజీపూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏక్తా దివస్ 2కే రన్





**ప్రజాపక్షం / హాజీపూర్ :** ఉక్కు మనిషి, దేశ సమగ్రత కోసం నిరంతరం శ్రమించిన మాజీ ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం హాజీపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రీయ ఏక్తా దినోత్సవం సందర్భంగా హాజీపూర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ పరుగు హాజీపూర్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై రాంపూర్, పడ్తన్ పల్లి గ్రామాల మీదుగా శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం స్కూల్ గ్రౌండ్ వరకు విజయవంతంగా సాగింది. దేశభక్తి, ఐక్యతను చాటే ఈ కార్యక్రమంలో మండలంలోని రాజకీయ ప్రముఖులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజీపూర్ ఎస్ఐ ఎన్. స్వరూప్ రాజ్ మాట్లాడుతూ, భారతరత్న, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఈ తరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ఉత్సాహంగా 2కె రన్...




**ప్రజాపక్షం/ముధోల్ :** జాతీయ ఏక్తాదివస్ ను పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలం కేంద్రమైన ముధోల్ లోని పోలీస్ స్టేషన్ నుండి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వరకు నిర్వహించిన 2కె రన్ ఉత్సాహంగా జరిగినట్లు ముధోల్ సీఐ మల్లేష్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిమిత్తం ప్రతి ఏటా జాతీయ ఏక్తాదివస్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.దేశం కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఎనలేని సేవందించారని కొనియాడారు.వారు చేసిన కృషితోనే దేశం ఐక్యతాభావంతో ఉందని పేర్కొన్నారు.ఆయనిచ్చిన గొప్ప నివాదానంతోనే జాతీయ ఏక్తాదివస్ నిర్వహించడం,ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించడం గర్వించదగ్గ విషయమని వెల్లడించారు.వారి పిలుపు మేరకే అందరూ ఐక్యంగా ఉండి ప్రపంచ దేశాలకుర తమ సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్ నాయకులు రావుల శ్రీనివాస్,ధర్మపురి శ్రీనివాస్,పోలీసు సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చొరవ చూపాలి




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమాలను మరింత పకడ్బందీగా,విజయవంతంగా కొనసాగించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజున కేంద్ర కార్యాలయం నుండి ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు,అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్(వీసీ)ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర కార్యదర్శి విభూ నాయర్ మాట్లాడుతూ,వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని,ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు.పలు కీలక సూచికలలో వంద శాతం పురోగతి సాధించడానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఆస్పిరేసనల్ బ్లాక్ కార్యక్రమాలను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని,అధికారులకు ఎప్పటికప్పుడు స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తూ, అమలులో ఉన్న లోపాలను సరిదిద్దాలని ఆయన వివరించారు.ముఖ్యంగా విద్య,వైద్యం,పోషక లోపాల నిర్మూలన,వ్యవసాయం,మౌలిక సదుపాయాల కల్పన వంటి కీలక అంశాలలో మెరుగైన ప్రగతిని సాధించడానికి దృష్టి సారించాలని ఆయన తెలిపారు.నిర్మల్ జిల్లా కేంద్రం నుండి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి (డిటిడిఓ) అంబాజీ,ఇతర సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులు మానుకొని బకాయిలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం / మంచిర్యాల :** రాష్ట్ర ప్రభుత్వం తనిఖీల పేరుతో వేధించడం మానుకొని, పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్నత విద్యా సంస్థల్లో జరుగుతున్న తనిఖీలను నిలిపివేయాలని, విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాలు పాత్రికేయ సమావేశం నిర్వహించాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8200 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు ఉన్నాయని, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఫీజులు చెల్లించకుండా, ఫీజు బకాయిల్లో అక్రమాలు జరిగాయని తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురి చేయ డం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని తెలిపారు. యాజమాన్యాలు స్కాలర్షిప్పు రాలేదని, ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని ఆందోళనలు చేస్తుంటే, స్కాలర్షిప్లలో అక్రమాలు జరిగాయని పేర్కొనడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తనిఖీల పేరుతో వేధింపులు మానుకొని, పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ (టివియువి), రేగుంట క్రాంతి కుమార్ (టివివిఎస్), చిప్పకుర్తి సతీష్ మాదిగ (ఎంఎస్ఎఫ్) విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి నుండి కొనుగోళ్ల టోకెన్స్ జారీ.. ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భైంసా :** రేపటి నుండి ప్రభుత్వ సోయా కొనుగోళ్ల కు సంబంధించిన టోకెన్ లను రైతులకు అందజేస్తారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.పి.ఎ.సి.ఎస్ కేంద్రాలకు వెళ్లి రైతులు టోకెన్‌లు తీసుకోవాలన్నారు.రైతులు పట్టాపాస్ పుస్తకంతో పాటు రైతు బంధు బ్యాంక్ అకౌంట్,ఆధార్ కార్డు ఇవ్వాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తారన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు.ఈరోజు సాయంత్రం వరకు అన్ని కేంద్రాల్లో గన్ని బ్యాగులను అందజేస్తామన్నారు.

## కృష్ణారెడ్డి దొర అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలం మల్లూరు గ్రామ వాస్తవ్యుడు కృష్ణారెడ్డి దొర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నివాసంలో అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని కృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్తించారు. శోకసంద్రంలో మునిగిపోయిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి ధైర్యం చెప్పారు. కృష్ణారెడ్డి దొర బాన్సువాడ సమితి అధ్యక్షులుగా, నిజాంసాగర్ జడ్పీటీసీగా నిబద్ధతతో పనిచేశారని, ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని ఎమ్మెల్యే కొనియాడారు.

## గ్రామ దేవత సాక్షిగా గుడంబా నిషేధం



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా గ్రామ ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారని, అగర్ గూడ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. గుడంబ (నాటు సారా) నిషేధంపై శుక్రవారం ఉదయం అగర్ గూడ గ్రామ ప్రజలు యువత పోలీసుల సమక్షంలో వారి గ్రామ దేవత పోచమ్మ దేవత సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞలో నేటి నుండి గ్రామ ప్రజలు ఎవరైనా నాటు సారా అమ్మడం కానీ తాగడం కానీ చేయరాదని, ఈ ప్రతిజ్ఞను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఐ అనిల్ కుమార్, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా గ్రామ ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారని, ఈ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్యామ్, రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్నామని బిజెపి నాయకులు తెలిపారు. పెంచికల్ పేట్ మండలంలోని మొర్లిగూడ, జిల్లేడ గ్రామానికి చెందిన పోర్తేటి సాగర్ కి రూ. 28 వేల 5 వందల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కును బిజెపి నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కు మంజూరైందన్నారు. సిఎం సహాయనిధి ద్వారా పేదలకు అండగా నిలవడం జరుగుతోందని పేర్కొన్నారు.

# ఐక్యతకు పటేల్ కృషి చిరస్మరణీయం

## జిఎం ఎన్. రాధాకృష్ణ, సిఐ శశిధర్ రెడ్డి




**ప్రజాపక్షం / మందమర్రి :** దేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తుందని సింగరేణి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ, పట్టణ సిఐ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. దేశాన్ని ఏక తాటిపై నిలిపిన ఉక్కు మనిషి 150వ జయంతి సందర్భంగా మందమర్రి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం శుక్రవారం అఖండ ఉత్సాహంతో, దేశభక్తి జ్యోతితో ప్రారంభమైంది. పట్టణ సింగరేణి పాఠశాల మైదానం నుంచి ప్రారంభమైన 2కే రన్‌కు తహసీల్దార్ సతీష్ జెండా ఊపి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ, సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ఏక తాటిపై నిలిపిన ఘనత పూర్తిగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌దే అన్నారు. దేశంలోని వందలాది సంస్థానాలను విలీనం చేసి భారతదేశానికి ఒకే తల్లి బిడ్డగా నిలిపిన మహానుభావుడు ఆయనేనని అన్నారు. యువత ఆయన ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కుల, మత, వర్గ, లింగ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ జాతీయ ఐక్యతలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఉక్కు మనిషి పటేల్ చూపించిన మార్గం మన దేశానికి బలమైన ఐక్యతా దార్శనికతను అందించిందని, ఆయన స్ఫూర్తితో సమాజంలో శాంతి, సహకారం, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పుదామని పిలుపునిచ్చారు. రన్ ఫర్ యూనిటీలో పట్టణ పోలీసులు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు, మహిళలు, పలు సామాజిక సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలలో అభిరామ్ (ప్రథమ), రాజేందర్ పోలీస్ కానిస్టేబుల్ (ద్వితీయ), నిరంజన్ (తృతీయ) స్థానాలు దక్కించుకున్నారు. వారికి సిఐ, జిఎం, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.రాష్ట్ర, జాతీయ స్థాయిలో కీర్తిప్రతిష్ఠలు తెచ్చిన పలువురు క్రీడాకారులను శాలువాలతో సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ రాజలింగు, ఎస్ఐ రాజశేఖర్, సింగరేణి అధికారులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, పట్టణ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## జి. దేవేందర్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం / మందమర్రి :** ప్రతి అధికారి ఒక స్థలం నుండి మరొక స్థలానికి బదిలీ కావడం సేవలో భాగమని, జి. దేవేందర్ మందమర్రి ఏరియాకు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, బదిలీపై వెళ్తున్న మాజీ జనరల్ మేనేజర్ జి. దేవేందర్‌ను ఘనంగా సన్మానించారు. జి. దేవేందర్ కార్పొరేట్ కార్యాలయంలో జిఎం (పి పి)గా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో, మందమర్రి ఏరియా అధికారులు ఆయనకు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జిఎం (సేఫ్టి) రఘు కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాం సుందర్ తో పాటు మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జీవన విధానంలో ఆదర్శంగా నిలవాలి



**ప్రజాపక్షం / రెబ్బెన :** సింగరేణి ఉద్యోగులు తమ జీవన విధానంతో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా జిఎం కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ పొందుతున్న సర్వే అధికారి ఎంవి. స్వామిని ఏరియా అధికారులతో కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి ఉద్యోగ జీవితం, విధుల నిర్వహణ తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు మారం శ్రీనివాస్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, పర్సనల్ హెచ్ ఒడి శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ముక్కలైన దేశాన్ని ఏకం చేసిన ధైర్యశాలి పటేల్



**ప్రజాపక్షం / రెబ్బెన :** పరాయి పాలకుల చేతిలో ముక్కలైన దేశాన్ని అఖండ భారతంగా ఏకం చేసిన ధైర్యశాలి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వల్లభాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ సమైక్యత, ఐక్యత కోసం ఆయన చేసిన కృషి తీసుకున్న నిర్ణయాలను ఉద్యోగులకు వివరించారు. అంతేకాకుండా రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డిజిఎం (ఐఇడి) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ హెచ్ ఒడి శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు బయ్య మొగిలి, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిల భవనాలు తొలగించి కొత్తవి నిర్మించాలి



**ప్రజాపక్షం / కాసిపేట :** విద్యార్థుల భద్రత దృష్ట్యా మండలంలోని శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వెంటనే తొలగించి కొత్త భవనాలను నిర్మించాలని బిజెపి మండల అధ్యక్షుడు సూరం సంపత్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాసిపేట మండలంలోని ముత్యంపల్లి పాఠశాలను సందర్శించి వంటగది గోడ కూలిపడటం గుర్తించి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వంటగది పరారీ గోడ కూలిపోవడం చాలా ప్రమాదకరమని అన్నారు. ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడం బాధాకరమని, నియోజకవర్గ ఎంఎల్‌ఎ సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మండలంలోని అనేక గ్రామాల్లో పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే మరమ్మత్తులు చేపట్టి కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భాకి కిరణ్, నగరారపు ప్రసన్న పాల్గొన్నారు.

## ఐక్యత బాటలో ముందుకు సాగాలి : జిఎం రాధాకృష్ణ




**ప్రజాపక్షం / మందమర్రి :** దేశంలో భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఐక్యత బాటలో ముందుకు సాగాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. రాధాకృష్ణ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ఇటీవల అధికారికంగా ప్రకటించినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా చిన్న చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయడం ద్వారా పటేల్ భారత ఏకతకు శిల్పిగా నిలిచారని రాధాకృష్ణ పేర్కొన్నారు. తదుపరి కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులందరూ జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఎఐటియుసి మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఒఎఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు కృషి చేయాలి: ఎస్ఐ సురేష్


**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారత ఐక్యతకు ప్రతీక అని, ఆయన కృషి వల్లే మన దేశం ఐక్యంగా నిలిచిందని ఎస్ఐ సురేష్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సిర్పూర్ టి లో రెండు కిలోమీటర్ల పరుగు పందెం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ మనమంతా ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యత, అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఇతర పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఇందిర సేవలు మహిళలకు స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం / మందమర్రి :** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశ చరిత్రలో అజరామరమైన నాయకురాలని, ఆమె సేవలు మహిళలకు ఆదర్శంగా నిలిచాయని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఇందిరా గాంధి 41వ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వర్యులు చెన్నూరు ఎంఎల్‌ఎ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, మందమర్రి పట్టణంలోని బి 1 క్యాంప్ కార్యాలయం వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరణ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, ముడారపు శేఖర్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ తొలి మహిళా ప్రధానిగా మహిళలందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన విప్లవాత్మక నాయకురాలు అని, 'గరీబ్ హటావో' నినాదంతో పేదలలో ఆశ స్ఫూర్తిని నింపారని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితోనే ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జావిద్ ఖాన్, రహీం, ఒజ్జ గణేష్, చిలుముల మహేష్, రేగుంట కిరణ్, మెర్గు సతీష్, అజయ్, యాసిన్, చింటూ, అష్రఫ్, ప్రవీణ్, సోహెల్, సమీర్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** ఇందిరమ్మ లబ్ధిదారులు తమ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ అన్నారు. శుక్రవారం ఆయన లోడ్పల్లీ, ఎల్కపల్లి, ఎల్లూరు, పెంచికల్ పేట్ గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలిస్తూ ప్రభుత్వం నుండి నిధులు త్వరగా మంజూరు అవుతున్నాయని, పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇళ్లు మంజూరై కట్టుకొని వారి పేర్లు తొలగిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట హౌసింగ్ ఎఇ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# పూలాంగ్ వాగుపై అక్రమ నిర్మాణాలు

## ఓ కాంగ్రెస్ నేత అండదండలు ?

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లాకే చరిత్ర కలిగిన పూలాంగ్ వాగు క్రమ క్రమేనా కబ్జాకు గురవుతుంది. ఇప్పటికే నగరంలోని కొందరు వాగును కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టిన విషయం అందరికి తెలిసిందే. హైదరాబాద్ తరహాలో హైడ్రా మాదిరిగా నిజామాబాద్ సైతం నిడ్రా వస్తుందని ప్రజలు ఊహించారు. కానీ అలాంటిది ఏమి జరగలేదు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలోపూలాంగ్ వాగును ఆక్రమించటంతో పూలాంగ్ చుట్టూపక్కల వరద ముంచెత్తింది. ఆ సమయంలో అధికారులు హడావిడి చేసినతర్వాత కథ మొదటికి వచ్చింది. పలు పత్రికలు, ఛానళ్లు కథనాలు ప్రచురించిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. పూలాంగ్ వాగు న్యాల్కల్ శివారు నుంచి ముబారక్‌నగర్ వరకు ఎక్కువగా వాగు చుట్టుపక్కల కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ప్రజాసంఘాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తూతూ మంత్రంగా పరిశీలన ఉచేసిన అనంతరం ఏమి పట్టనట్లు ఊరుకోవడంసర్వసాధారణమైంది. క్రమంలో తాజాగా వినాయక్‌నగర్‌కు సమీపంలోని యాదగిరి బాగ్‌కు ఆనుకుని ఉన్న భవనాలు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి భూమి పత్రాలు, నగరపాలక సంస్థ అనుమతులు లేకపోయినా యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే ఈ అక్రమ నిర్మాణాల వెనుక జిల్లా కేంద్రానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నేత అండగా ఉన్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదులు అందటంతో అధికార పార్టీ నేత రంగంలోకి దిగి ఫిర్యాదుదారులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. గత వారం రోజుల క్రితమే కొందరు పెద్దల సమక్షంలో ఓ హోటల్‌లో ఫిర్యాదుదారులతో చర్చలు జరిపి వారిని ఒప్పించినట్లు సమాచారం. అయితే అప్పటికే ఈ అక్రమ కట్టడాల ఫిర్యాదుతో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టిపిబిఎ లోహిత ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ కట్టడాల వద్దకు వెళ్లి పరిశీలించారు. వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవటంతో పనులను నిలుపుదల చేయించారు. అధికారులు పనులు నిలిపివేసిన రెండు రోజులకే మళ్లీ పనులు ప్రారంభం కావటం వెనుక బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు ప్రచారం జరుగుతుంది. ముడుపులు ముట్టడంతో అక్రమ కట్టడాలపై చర్యలకు వెనక్కి తగ్గినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.



అంతేగాకుండా అక్రమ కట్టడాల వెనుక సూత్రధారిగా నిలిచిన అధికార కాంగ్రెస్ పార్టీ నేత టౌన్ ప్లానింగ్ అధికారులపై తనదైన శైలిలో ఒత్తిడి తెచ్చినట్లు మరో ప్రచారం జరుగుతుంది. టౌన్ ప్లానింగ్ అధికారులు పనులు నిలిపివేసిన గంటల వ్యవధిలోనే రంగంలోకి దిగిన అధికార పార్టీ నేత వారిని బెదిరించినట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేదల ఇళ్ల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తూ చర్యలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు ఇలా పలుకుబడి ఉన్న వ్యక్తుల విషయంలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదనేది ప్రజలు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోని నిరుపేదలకు, స్థలం లేని వారికి ఇళ్ల నిర్మాణానికి స్థలం కేటాయింపు చేస్తే పరవా లేదు గానీ, పేదలను ముందర ఉంచి పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేయాలని చూడటంఏంటని నగరంలో చర్చ జరుగుతుంది. ఇకనైనా సంబంధిత అధికారులు ఎలాంటి పత్రాలు, ఇంటి పర్మిషన్ లేని వారి పనులు నిలిపివేసి పూలాంగ్ వాగును కబ్జా నుంచి విడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా టుకె రన్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** భారతదేశ ఐక్యతా స్ఫూర్తికి, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా, రాష్ట్రీయ ఏకతా దివస్ కార్యక్రమం (జాతీయ ఐక్యత దినోత్సవం టుకె రన్) అని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఎం.సాయి కిరణ్, డి. నాగేందర్, వి. రాకేష్, ఆర్. ధరణి, ఎం. గోదావరి, ఎస్.నిఖిత తదితరులకు జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డిసిపి (ఎ.ఆర్.) రామ్‌చందర్‌రావు, నిజామాబాద్, ట్రాఫిక్ ఏసిపిలు రాజా వెంకట్ రెడ్డి, మస్తాన్ అలీ, రిజర్వు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్), సిఐలు 1,2,3,4,5,6, నిజామాబాద్ రూరల్, మాక్లూర్, ఎస్ఐలు, పోలీసుస్టేషన్ సిబ్బంది, ఏ.ఆర్. స్పెషల్ పార్టీ సిబ్బంది, హోమ్ గార్డ్స్ సిబ్బంది, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రియలెస్టేట్ వ్యాపారి నర్సారెడ్డిపై చర్య తీసుకోవాలి : దాసు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** రియలెస్టేట్ వ్యాపారి తీగల నర్సారెడ్డి కబ్జా నుండి ప్రభుత్వ భూమిని కాపాడి అర్హులైన పేదలకు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లోని సర్వే నెం. 202/3 ప్రభుత్వ భూమిని రియలెస్టేట్ నర్సారెడ్డి 24 ఇళ్లు నిర్మిస్తున్నారని ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తికి అనుమతి ఎలా ఇచ్చారని దాసు మున్సిపల్ కమీషనర్ రాజును ప్రశ్నించారు. రియలెస్టేట్ వ్యాపారస్తులకు మద్దతుగా ఉండటం సరికాదని, ఇప్పటికైనా వెంటనే నర్సారెడ్డి కబంధహస్తాల నుండి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. అక్రమంగా అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్న రియలెస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలన్నారు. నాయకులు సూర్యశివాజీ, అబ్దుల్, బాలయ్య, ప్రిన్స్, వెంకటేష్, నరేందర్, హన్మంత్‌రెడ్డి, రాహుల్, ఖాజా పటలే పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ పటేల్ 150వ జయంతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఉక్కు మనిషి, దేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని స్కూళ్లలో వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ మేరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2014 నుంచి అక్టోబర్ 31న కేంద్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందని, పటేల్ దేశానికి చేసిన సేవలను పలువురు స్టూడెంట్స్‌కు వివరించారు. తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి స్కూల్ నుంచి మంగళ్పహాడ్ చౌరస్తా



వరకు 3కే ఐక్యత పరుగును నిర్వహించారు. బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడురామ్మోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలు, స్థానిక మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్ ప్రభుత్వ పాఠశాల అంటే అమిత అభిమానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మంచి వాతావరణం, పచ్చదనం, పాఠశాల అంటే ఇలా ఉండాలి అనే విధంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ సిబ్బంది అంకిత భావానికి నిదర్శనం ఎడపల్లి మండలం జాన్కంపేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల అని, అందుకే తనకు ఈ పాఠశాల అంటే అమిత అభిమానమని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ హైస్కూల్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు హన్మంత్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో ఉపాధ్యాయ వృత్తి అంటే కత్తిమీద సాము లాంటిదని అభివర్ణించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ హన్మంత్ రెడ్డి దాదాపు 30సంవత్సరాల నుంచి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ తనదైన శైలిలో బోధన చేసి, జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు పొందారని కొనియాడారు. గతంలో విద్యా బోధన కంఠస్తం, దండన



పద్దతుల్లో ఉండేదని, కానీ నేటి కాలంలో అలాంటి పద్దతులు లేకపోయినా ఉపాధ్యాయులు శ్రమకోర్చి చక్కని బోధన అందిస్తున్నారని అశోక్ అన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కార్యదర్శి కిషన్, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, దామోదర్, టిపిటిఎఫ్ అధ్యక్షుడు సురేష్, పిఆర్టియూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సాయిరెడ్డి, గోవర్ధన్, యుసుఫ్, భూపతి రాజు, రిటైర్డ్ ఎంఈఓ కేసీ లింగన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లి పాఠశాలలో 140 ప్లేట్ల పంపిణీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో, శ్రీ కృష్ణ ఫౌండేషన్ శుక్రవారం ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాలలో ఓ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల అభ్యర్థన మేరకు, ఫౌండేషన్ తరపున సుమారు 140స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ ప్లేట్లను రోజువారీ ఆహారం తినడానికి విద్యార్థులు ఉపయోగించనున్నారని, బాలబాలికల ఆరోగ్యకరమైన జీవనానికి, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం చేయడానికి ఈ ప్లేట్లు ఎంతో ఉపయోగపడతాయని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ ఫౌండేషన్ సభ్యులు బాలకృష్ణ మాట్లాడుతూ.. పిల్లలు కోరిన విధంగా వారికి అవసరమైన వస్తువులను అందించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, విద్యార్థులు ఈ ప్లేట్లను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. సభ్యులు ప్రసాద్, చిదంబర్, దయాకర్ వీరందరి సహకారం వల్లే ఈ పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయ్యిందని బాలకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కృష్ణ ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రకటించారు.




## చక్రేశ్వర శివాలయంలో లక్ష దీపోత్సవం

**ప్రజాపక్షం/బోధన్:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఈ నెల 4వ తేదిన ఉదయం 9:30 నిమిషాలకు సామూహిక సత్యనారాయణ వ్రతములు, 5వ తేదిన సాయంత్రం లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు శ్రీ చక్రేశ్వర శివ మందిరం అధికారి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో నిర్వహించే సామూహిక సత్యనారాయణ వ్రతం, లక్ష దీపోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## సాయి వర్ధన్ ను సన్మానించిన ఎంపిఆర్

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన విద్యార్థి సాయి వర్ధన్ ఎంబీబీఎస్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకు 9100 సాధించిన సందర్భంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఎంబీబీఎస్ ర్యాంకర్ సాయి వర్ధన్ స్వగృహానికి వెళ్లి అభినందించారు. విద్యార్థి సాయికి సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు గోపి కిషన్, బోధన్ రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, సాలురా మండల అధ్యక్షులు రాహుబా గంగాధర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఘనంగా సమన్వయ దివాస్

**ప్రజాపక్షం/బోధన్:** సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని బోధన్ పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ దినోత్సవాన్నరి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో హాజరయ్యారు. యువత యూనిటిగా ఉంటూ దేశానికి ఆదర్శంగా నిలవాలని చెడు అలవాట్లకు పాల్పడకుండా దేశం పైన భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ 2కే రన్ లో బోధన్ ఏసిపి శ్రీనివాస్,పట్టణ సిఐ వెంకట్ నారాయణ, మోటార్ వెహికిల్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ యార్లగడ్డ శ్రీనివాస్, చక్రవర్తి, ముత్యాల హరికృష్ణ, దృశ్యంత్, వివిధ శాఖల అధికారులు బోధన్ యువతపాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిత్

**ప్రజాపక్షం/మోర్తాడ్:** సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా యూనియన్ హోమ్ సెక్రెటరి, డైరెక్టర్ ఐబి వారి ఆదేశాల మేరకు మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం మోర్తాడ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి (2 కె రన్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భారతదేశ ఉక్కు మనిషిగా పేరు పొందిన సర్ధార్ వల్లబాయ్ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ను జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో దేశ సమగ్రత ఐక్యత, కొరకు కీలక పాత్ర పోషించారని ఇతనికి ఉక్కు మనిషి అని పేరు గలదని అన్నారు. మోర్తాడ్ పోలీసులు, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నందిపేట్‌లో టుకె రన్ విజయవంతం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి భారత్ ఎక్తా దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన టుకె రన్ విజయవంతంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నందిపేట్ ఎస్ఐ శ్యామ్‌రాజ్, ఏఎస్ఐ రియాజ్, పెయింటర్ రాజు, మంద మహిపాల్, పటేళ్ల రాజు, నాగ సురేష్, సాగర్, మన్నే సాగర్, నాగరాజు, పిరాజి, జమీల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జిల్లా సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన డిఎస్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన (డిఎస్) ధర్మపురి సంజయ్‌కు పంచముఖి మున్నూరుకాపు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వినాయకనగర్‌లోని బస్వా గార్డెన్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలబోకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పంచముఖి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వటం సంతోషంగా ఉందని పంచముఖి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు హరిదాస్ సాయిరెడ్డి తెఇలపారు. సంఘ సభ్యులు ఆకుల శ్రీశైలం, లడ్డు శంకర్, బొబ్బిలి కిషన్, రవీందర్, పోతన్న, ధర్మేందర్, మారుతి, శ్రీనివాస్, రవి, రమేష్, ముత్యం, శివకుమార్ పాల్గొన్నారు.